క్లుప్తంగా

వెంకయ్యస్వామి ఆలయంలో పూజలు



నెల్లూరు రూరల్: వార్షిక ఆరాధనోత్సవాలను పురస్కరించుకొని కొత్తూరులోని శ్రామికనగర్‌లో గల వెంకయ్యస్వామి మందిరంలో పూజలను సోమవారం నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదానానికి ఉభయకర్తలుగా వీరాస్వామి, పద్మ దంపతులు, మల్లికార్జున్ విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ధర్మకర్త నీరదమ్మ పర్యవేక్షించారు.

సోమశిలకు నీటి కేటాయింపులు జరపాలి



నెల్లూరు (దర్గామిట్ట): సోమశిల జలాశయానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి కృష్ణా జలాలను కేటాయించాలని బీజేపీ నేత మిడతల రమేష్ కోరారు. ఈ మేరకు తెలుగుగంగ ఎస్ఈ హరినారాయణరెడ్డికి వినతిపత్రాన్ని సోమవారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కృష్ణా జలాలను నాలుగు రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తేనే ఆంధ్రా, రాయలసీమకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రవినాగేంద్రసింగ్, ఆదినారాయణ, వీరాస్వామి, ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు వ్యాన్ వితరణ



నెల్లూరు రూరల్: నగరంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక దివ్యాంగుల స్కూల్‌కు తన సొంత నిధులు రూ.21.5 లక్షలతో వ్యాన్‌ను ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి సోమవారం అందజేశారు. స్కూల్ వ్యాన్ అవసరమనే విషయాన్ని ఎంపీకి పలువురు గతంలో తెలియజేశారు. ఈ క్రమంలో హామీ మేరకు దీన్ని అందజేశారు. ఎంపీకి రెడ్‌క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు కృతజ్ఞతలను తెలియజేశారు.

స్కూటీ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

వెంకటాచలం : స్కూటీ అదుపుతప్పి పడడంతో ఓ వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని గొలగమూడి సమీపంలో సోమవారం జరిగింది. నెల్లూరు నగరం దర్గామిట్ట ప్రాంతానికి చెందిన ప్రసాద్ పనినిమిత్తం స్కూటీలో గొలగమూడికి బయలుదేరాడు. గ్రామ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకోగానే స్కూటీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను 108 వాహనంలో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బాల్య వివాహాలను అరికడదాం

పొదలకూరు : బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామాల్లో స్వయం సహాయ సంఘాలు సహకరించాల్సిందిగా వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం రోజ్‌మేరీ కోరారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల సభ్యులతో పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు తమ కుటుంబంలో ఆడపిల్లలకు 18 ఏళ్లు, మగపిల్లలకు 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వీఓఏలు, సీసీలు పాల్గొన్నారు.

చెస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

వెంకటాచలం : తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో జరుగనున్న సీబీఎస్ఈ సౌత్‌జోన్ అండర్ 11, అండర్-14, అండర్-17 చెస్ పోటీలకు మండలంలోని సరస్వతీనగర్‌లో ఉన్న అక్షర విద్యాలయ విద్యార్థులు ఎంపికయ్యారు. ఒక్కో విభాగానికి నలుగురు చొప్పున మొత్తం 12 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కుముద సోమవారం తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు చెస్ కోచ్ వై.సుమన్ అభినందించారు.

పరిశుభ్రత ఎంతో అవసరం

ఇందుకూరుపేట : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని 24వ ఆంధ్ర బెటాలియన్ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ జి.పెంచల పుల్లయ్య అన్నారు. మండలంలోని కొత్తూరులో ఉన్న జీవీకే చిన్మయ విద్యాలయంలో యాన్యువల్ క్యాంప్ కార్యక్రమం సోమవారం జరిగింది. అందులో భాగంగా పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెంచల పుల్లయ్య పరిసరాల శుభ్రతపై గ్రామంలో అవగాహన కల్పించారు.

జగజ్జననీ.. పాహిమాం



ధర్మరాజస్వామి దేవస్థానంలో..

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువైన జగజ్జనని విశేషాలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. అశేషంగా తరలివస్తున్న భక్తజనంతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి.

➪ నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు భవానిగా దర్శనమిచ్చారు. ప్రత్యేక పుష్పాలంకారంలో కొలువయ్యారు. లలితా కుంకుమార్చన తదితరాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా మాగుంట సోదరులు, తోట దామోదర్, శోభారాణి దంపతులు తదితరులు వ్యవహరించారు. దేవస్థాన ప్రధానార్చకుడు సూరావఝుల రఘురామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

➪ రాజరాజేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆయనకు ఆహ్వానం పలికారు. దేవస్థానంలో అమ్మవారి పంచలోహ విగ్రహ తయారీకి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాజరాజేశ్వరి అమ్మవారి సేవా సమితి అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి పాల్గొన్నారు.

➪ నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు భవానిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మధుసూదన్ రావు దంపతులు వ్యవహరించారు. ఈఓ నవీన్ కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ వంగాల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➪ సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసరావు, జయమల్లిక దంపతులు, గిరిజా స్రవంతి, తేజస్విని వ్యవహరించారు. అమ్మవారికి అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవ, చండీయాగాన్ని నిర్వహించారు. ఈఓ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➪ నవాబుపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు లలితా త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా తాతా వెంకటేశ్వరరావు, లక్ష్మి, వెంకటసుకన్య, వెంకటప్రవీణ్ వ్యవహరించారు. దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మద్దూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

➪ స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు బాలాత్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. మూలవర్లుకు చందనాలంకారం చేశారు. ఉభయకర్తలుగా శేగు షణ్ముగరావు, వాణి, మహేంద్రకుమార్, రాజ్యలక్ష్మి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

➪ మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు భువనేశ్వరిగా దర్శనమిచ్చారు. నవావరణపూజ, పుష్పాలంకారం, చండీ హోమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా అభిమన్యు, సత్యవతమ్మ, నందకిషోర్‌రెడ్డి, శ్రీసుధ, జగదీష్‌రెడ్డి, మైథిలీ దంపతులు వ్యవహరించారు.

➪ మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఆరంబాకం కృష్ణసింహ సోదరులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ చిత్తాతూరు రామకృష్ణ, ఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

➪ సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు భవానిగా దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకుడు రామావఝుల శ్రీనివాసులుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా వెంకటేశ్వర్లు, లక్ష్మి, విజయకుమార్, కల్పన దంపతులు వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త బాలాజీసింగ్, ఈఓ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధాన్యలక్ష్మిగా ఆదిలక్ష్మి అమ్మవారు

➪ కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు భవానిగా దర్శనమిచ్చారు. విశేష నవావరణ, అష్టోత్తర, సహస్రనామ పూజలను నిర్వహించారు. ఉభయకర్తలుగా గట్టుపల్లి వెంకటేశ్వరరావు, అరుణకుమారి, ధ్రుతి, హృషికేష్, మల్లికార్జున, పద్మావతి, జ్యోత్స్న, సాయిచైతన్య వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

➪ సుజాతమ్మ కాలనీలోని అష్టలక్ష్మి మందిరంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వెంకటరత్నం, ప్రతిమ, సురేంద్రకుమార్, పద్మావతి దంపతులు వ్యవహరించారు. డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

➪ విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అమ్మవారు బాలాత్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పోలూరు ఈశ్వరయ్య ఆచారి, కుసుమ దంపతులు వ్యవహరించారు.

➪ బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. అభిషేకం, ధనలక్ష్మీ హోమం, కుంకుమపూజ, అష్టలక్ష్మీ వైభవాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా వెంకటేశ్వర్లు, ఝాన్సీలక్ష్మి దంపతులు, సాయికుమార్ వ్యవహరించారు.

➪ సంతపేటలోని కంసాలివీధిలో గల భ్రమరాంబ సమేత హరిహరనాథస్వామి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని శీతల పానీయాల బాటిళ్లతో అలంకరించారు. ఉభయకర్తలుగా తెలనాకుల వెంకటేశ్వర్లు, లక్ష్మీకాంతమ్మ కుటుంబసభ్యులు వ్యవహరించారు.



హరిహరనాథస్వామి దేవస్థానంలో..

నెల్లూరు రూరల్: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారు ధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిపుణ్యాహవచనం, కుంభారాధన, పూర్ణాహుతి, తదితరాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆల్తూరు సులోచనమ్మ కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు లక్ష్మీనృసింహ అలంకారంలో సింహవాహనంపై దర్శనమిచ్చారు. అనంతరం నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ, ఆలయ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

➪ 53వ డివిజన్లోని గాంధీగిరిజన కాలనీలో గల మహాలక్ష్మి అమ్మవారు లలితాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా రాజేశ్వరమ్మ కుటుంబసభ్యులు వ్యవహరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెంకటరమణ, ఆలయ అర్చకులు శేషయ్య, యానాదయ్య పాల్గొన్నారు.



అష్టలక్ష్మి మందిరంలో..



వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



సీతారామస్వామి మందిరంలో..




మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో..



వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో..



అన్నపూర్ణగా ఇరుకళల పరమేశ్వరి



కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో..



మల్లేశ్వరస్వామి దేవస్థానంలో..

ఎంపీ ఆదాలకు సత్కారం



నెల్లూరు (టౌన్): ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో వైఎస్సార్‌టీఎఫ్ నేతలు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు రఘురామిరెడ్డి, అధ్యక్షుడు నారాయణరాజు, ప్రధాన కార్యదర్శి మునీర్‌జాన్, కోశాధికారి యానాదిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతయ్య, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లిటరేచర్ గిఫ్ట్ బుక్ ఆవిష్కరణ



అర్బన్ ఎంఈఓ అబ్దుల్ హమీద్, ఇంగ్లిష్ ఉపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నిర్వాహకుడు కృపాల్ పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): సూరి శివరామ్ రచించిన లిటరేచర్ గిఫ్ట్ బుక్‌ను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. మాగుంట లేఅవుట్లోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో ప్రావీణ్యం చూపిన పలువురు ఉపాధ్యాయులను సత్కరించిన అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడారు. ఇంగ్లిష్ విద్యకు అధిక ప్రాధాన్యమిస్తూ టోఫెల్ శిక్షణను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. ఇంగ్లిష్ ఉపాధ్యాయులు టోఫెల్ శిక్షణను సమర్థంగా ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని కోరారు.

రాష్ట్రస్థాయిలో రెడ్‌క్రాస్‌కు గుర్తింపు సంతోషకరం



జ్ఞాపికలు, ప్రశంసపత్రాలను అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం, స్పాస్టిక్స్ సెంటర్, తలసేమియా సెంటర్, కేన్సర్ హాస్పిటల్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం సంతోషంగా ఉందని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ రక్తనిధి కేంద్రంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇండియన్ సొసైటీ ఇమ్యూనోహెమటాలజీ వ్యవస్థాపకులు జోలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నెల్లూరు రెడ్‌క్రాస్‌లో 14 విభాగాల్లో సేవలను అందిస్తున్నామని వివరించారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన 109 మందికి జ్ఞాపికలు, ప్రశంసపత్రాలను అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సుధీర్‌నాయుడు, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, కోటారెడ్డి, జనార్దన్‌రాజు, శ్రీహరిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రక్తనిధి కన్వీనర్ అజయ్‌బాబు, ఏఆర్వీ కన్వీనర్ వెంకురెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ రంజని తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న శర్మద

నెల్లూరు(బారకాసు): జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ శర్మద పేర్కొన్నారు. అల్లీపురంలోని రవీంద్రభారతి పాఠశాల, ఏసీనగర్‌లోని మల్లెల సంజీవయ్య పాఠశాలల్లో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆమె పరిశీలించారు. మహిళలు, వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను ఆరాతీశారు. అవసరమైన వారికి ఆస్పత్రుల్లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చికిత్సను అందించనున్నారని చెప్పారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు (టౌన్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో వైఎస్సార్‌టీఎఫ్ నేతలు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని సత్కరించారు. వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నారాయణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్‌జాన్, కోశాధికారి యానాదిరెడ్డి, గౌరవాధ్యక్షుడు రఘురామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతయ్య, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంలో అర్జీల స్వీకరణ

పొదలకూరు : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తహసీల్దార్ కె.వీరవసంతరావు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలను స్వీకరించారు. పొలం కొలతలు, పాసుపుస్తకాలు, దారి గొడవలకు సంబంధించి వినతిపత్రాలను అందజేశారు.

విశ్వకర్మ యోజనకు దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నెల్లూరు(బారకాసు): టైలర్ల అభివృద్ధి కోసం విశ్వకర్మ యోజనను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడారు. పథకాన్ని పొందేందుకు గానూ ఆన్‌లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ సర్టిఫికెట్, గుర్తింపు కార్డుతో పాటు రూ.15 వేల విలువైన టూల్ కిట్‌ను ఇవ్వనున్నారని వివరించారు. శిక్షణ కాలంలో రోజూ రూ.500 స్టయిఫండ్‌ను అందించనున్నారని తెలిపారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలీ, ఉపాధ్యక్షుడు బాషా మొహిద్దీన్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



అర్జీలను స్వీకరిస్తున్న చెన్నుడు

నెల్లూరు(బారకాసు): స్పందనలో ప్రజలు అందజేసిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని.. ఫిర్యాదులతో పాటు అర్జీలు రీ ఓపెనైతే విభాగాధిపతే నేరుగా పరిశీలించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గత వారంలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

పీఎఫ్‌కు జమ చేయాలని వినతి

నగరపాలక సంస్థలో 2000లో ఉపాధ్యాయులుగా చేరిన వారికి డీఏ అరియర్స్‌ను పీఎఫ్ అకౌంట్‌కు జమ చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు రాజమనోహర్ కోరారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడికి వినతిపత్రాన్ని అందజేశారు.

వేడుకగా తిరుప్పావై సేవ



నెల్లూరు రూరల్: స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తిరుప్పావై సేవ, ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ పర్యవేక్షించారు.

నిత్యావసర సరుకుల వితరణ



నెల్లూరు రూరల్: అయ్యప్పగుడి సమీపంలోని ప్రగతి చారిటీస్ అనాథాశ్రమానికి నిత్యావసర సరుకులను రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ధన్విక జన్మదినాన్ని పురస్కరించుకొని పిల్లల మధ్య కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రసూల్, పెంచలరాజు, నాగశ్వేత, స్వచ్ఛంద సేవకులు సుభహాన్, చంద్రశేఖర్, ప్రశాంతి, సుబ్బారావు, నాగచంద్రిక, నూర్జహాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.